
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 327 | శనివారం 11 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-










## పోర్టులు.. ఎయిర్ పోర్టులతో

# ఆర్థికాభివృద్ధి

- ఇథనాల్ ప్లాంట్లతో పర్యావరణానికి మేలు
- పశు పోషణతో పాడి రైతులకు లబ్ధి
- విశ్వసముద్ర గ్రూప్ కు చెందిన వివిధ ప్రాజెక్టులు ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ”నెల్లూరు జిల్లాలో ఇప్పుడు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు.. కీలక పరిశ్రమలు వచ్చాయి
- కష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం  పోర్టులు జిల్లా అభివద్ధికి కీలకంగా మారతాయి.

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  నెల్లూరు**

పోర్టులు, ఎయిర్ పోర్టులతో రాష్ట్రం ఆర్థికాభివద్ధి చెందు తుందని  ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని ఈదగాలి గ్రామంలో విశ్వసముద్ర గ్రూపునకు చెందిన వివిధ ప్రాజెక్టులను శుక్రవారం సీఎం ప్రారంభించారు. ఇథనాల్ ప్లాంట్, నంద గోకులం లైఫ్ స్కూల్, సేవ్ ద బుల్, పవర్ ఆఫ్ బుల్ ప్రాజెక్టులను సీఎం ప్రారంభించి.. పరిశీలించారు. నంద గోకులం లైఫ్ స్కూల్ విద్యార్థులతో చంద్రబాబు ముచ్చటిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ”నెల్లూరు జిల్లాలో ఇప్పుడు పెద్ద ఎత్తున మౌలి క సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు.. కీలక పరిశ్రమలు వచ్చాయి. కష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజ పట్నం పోర్టులు జిల్లా అభివద్ధికి కీలకంగా మారతాయి. దగదర్తి విమానాశ్రయం త్వరలోనే వస్తుంది. - మిగతా3లో



## టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులతో రండి

**కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహం అందిస్తుంది**

**అమెల్ సి ఆల్ట్ కన్సార్టియం ప్రతినిధులతో మంత్రి సవిత**

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  అమరావతి**

రాష్ట్రంలో టెక్స్ టైల్స్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహమందిస్తోందన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు మంత్రి సవితను శుక్రవారం అమెల్ సి ఆల్ట్ కన్సార్టియం ప్రతినిధులు కలిశారు. హిందూపురంలోని ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్స్ పార్క్ లో పెట్టుబడులకు  ఆసక్తిచూపుతున్నట్లు - మిగతా3లో

## 16న శ్రీశైలంకు మోడీ రాక

**ప్రధానమంత్రి శ్రీశైల పర్యటనను విజయవంతం చేయండి**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**అంకుశం ప్రతినిధినంద్యాల, అక్టోబర్ 10:-**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైల పుణ్యక్షేత్రానికి విచ్చేయనున్న నేపథ్యంలో, ఆయన పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా, ఎటువంటి లోపాలు - మిగతా2లో



## పిల్లలపై ఒత్తిడి పెరుగుతోంది

- నేటి పోటీ ప్రపంచంలో చాలా మంది ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నారు
- విద్యార్థుల ప్రతిభను మించి వారిపై ఒత్తిడి చేస్తున్నారు
- తల్లిదండ్రులు ఆలోచనల్లో కూడా మార్పు రావాలి
- మానసిక వ్యాధులతో బాధ పడేవారి సంఖ్య పెరుగుతోంది
- మన దేశంలో 15 కోట్ల మంది మానసిక ఇబ్బందులతో బాధ పడుతున్నారు
- సమాజంపై కూడా వీరి ప్రభావం చాలా ఉంది

## ఏపీలో రూ. 1,27,181 కోట్ల విలువైన ప్రాజెక్టులకు

# కేబినెట్ ఆమోదం



- 78,771 ఉద్యోగాల ఎంపికకూ గ్రీన్ సిగ్నల్
- అనంతపురం జిల్లా టేకులోడులో ఏరోస్పేస్ తయారీ పరిశ్రమ ఏర్పాటు
- టేకులోడులో ఏరోస్పేస్ - ఆటోమోటివ్ కాంపోనెంట్ తయారీ  పరిశ్రమల స్థాపనకు ఆమోదం
- ఈ ప్రాజెక్టులు మొత్తం 5,800 కోట్ల రూపాయల పెట్టుబడి లక్ష్యంగా 6,646 మందికి ఉపాధి అవకాశాలు 56,353 ఉద్యోగ అవకాశాల కల్పన లక్ష్యంగా 8,186 కోట్ల రూపాయల పెట్టుబడులను అవకాశం కల్పిస్తూ ఈ కేటాయింపులు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  అమరావతి**

రాష్ట్రంలో రూ. 1,27,181 కోట్ల  విలువైన ప్రాజెక్టులు, 78,771 ఉద్యోగాల భర్తీకి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు నిర్ణయాలను తీసుకున్నారు. ఆ వివరాలను సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ  శాఖా మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. అనకాపల్లి జిల్లాలో అధునాతన కార్బన్ కాంప్లెక్స్ తయారీ,  పలనాడు జిల్లాలో సిమెంట్ ప్లాంట్ మరియు గుడిపల్లి, అనంతపురం జిల్లా టేకులోడులో ఏరోస్పేస్ - ఆటోమోటివ్ కాంపోనెంట్ తయారీ  పరిశ్రమల స్థాపనకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులు మొత్తం 5,800 కోట్ల రూపాయల పెట్టుబడి లక్ష్యంగా - మిగతా3లో

## ‘అప్పుడు రూ. 99లకే “క్వార్టర్” ఇప్పుడు 99 పైసలకే ఎకరం భూమి’

- మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చెయ్యాలనే దుర్మార్గపు ఆలోచన
- వైఎస్సార్‌సీపీ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు
- గత ప్రభుత్వంలో 17 కళాశాలల్ని తీసుకువచ్చి ..ఐదు కళాశాలల్లో అడ్మిషన్లు పూర్తి చేసిన ఘనత మాజీ సీఎం వైఎస్




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి కాకినాడ**

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చెయ్యాలనే దుర్మార్గపు ఆలోచన చంద్రబాబు చేశారని ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్‌సీపీ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు విమర్శించారు. ఈరోజు( శుక్రవారం, అక్టోబర్ 10) కాకినాడలో వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ ఉద్యమ పోస్టర్‌ను - మిగతా3లో

# పోర్టులు.. ఎయిర్ పోర్టులతో ఆర్థికాభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ , క్రిబ్ కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ కూడా రాబోతున్నాయి. రాష్ట్ర ప్రగతిలో.. రాష్ట్ర ఆర్థికాభివద్ధిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషిస్తోంది. ఇదే సమయంలో జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం లేదు. సోమశిల, కండలేరు లాంటి మంచి ప్రాజెక్టులు నెల్లూరు జిల్లాలో ఉన్నాయి. 150 టీఎంసీల నీళు ఈ రెండు ప్రాజెక్టుల్లో ఉంటాయి. భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఈ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఉంచుతాం." అని ముఖ్యమంత్రి చెప్పారు. "ఏ ప్రాజెక్టులు చేపట్టినా... రాష్ట్రానికి ఆర్థికంగా ఉపయోగపడడంతోపాటు... పర్యావరణ హితంగా ఉండాలి. ఈ దిశగానే విశ్వసముద్ర మూడు ప్రాజెక్టులు చేపట్టింది. 24 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తోంది. దీని కోసం 15 వేల టన్నులకు పైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు చేస్తోంది. దీని వల్ల రైతులకు మేలు జరుగుతోంది. రైతుల సంక్షేమంతో పాటు ఇథనాల్ తయారు చేస్తూ విశ్వసముద్ర యాజమాన్యం దేశ ప్రగతికి తోడ్పడుతోంది. అలాగే పశు సంపదను కాపాడేందుకు కొత్త ప్రయోగం చేయటం అభినందనీయం. వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన గోవులను సంరక్షిస్తున్నారు. ఒంగోలు జాతి పశువులను సంరంక్షిచడంపై ప్రత్యేకంగా గోశాల ఏర్పాటు చేయడమే కాకుండా.. శాస్త్రీయ పద్ధతుల్లో పునరుత్పత్తికి చింతా శశిధర్ ఫౌండేషన్ పని చేస్తోంది. పవర్ ఆఫ్ బుల్ అనే విధానంలో విద్యుత్పత్తి చేపట్టడం వినూత్న ప్రక్రియ. ఈ విధానం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 5 కిలోవాట్లను ఇన్ హౌస్ అవసరాలకు



వినియోగించుకుంటున్నారు. ఇక నంద గోకులం లైఫ్ స్కూల్ ద్వారా ప్రతిభ కలిగిన, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉత్తమ విద్యను అందిస్తున్నారు. సమాజానికి తిరిగి ఇవ్వటం అనే విధానంలో భాగమే పీ4. డబ్బులు ఇవ్వటం ఒక్కటే కాదు చేయూత ఇవ్వడమనేది పీ4 విధానంలో ముఖ్యమైన అంశం." అని ముఖ్యమంత్రి వివరించారు. "విశాఖకు ఇప్పటికే భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. రూ.88 వేల కోట్లతో ఓ దేశచరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ఆల్గారిథమ్స్ కూడా రాసేలా మన పిల్లలు సిద్ధం అవుతున్నారు. 2047కి భారత్ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. ఏపీ దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉంటుంది" అని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు హాజరయ్యారు.

# ఏపీలో రూ. 1,27,181 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

6,646 మందికి ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. ప్రకాశం జిల్లాలో ప్రొపెల్లెంట్ ప్లాంట్ కు, కర్నూలు జిల్లాలో పారిశ్రామిక ఎస్టేట్ అభివద్ధికి, విశాఖపట్నం జిల్లాలో పారిశ్రామిక - లాజిస్టిక్స్ హబ్ కు, కర్నూలు జిల్లాలో ఇన్నోవేషన్ సెంటర్ కు, విజయనగరం జిల్లాలో ప్రైవేట్ మెగా పార్క్ కు భూమి కేటాయింపుకు అనుమతులు ఇవ్వబడ్డాయి. 56,353 ఉద్యోగ అవకాశాల కల్పన లక్ష్యంగా 8,186 కోట్ల రూపాయల పెట్టుబడులను అవకాశం కల్పిస్తూ ఈ కేటాయింపులు జరిగాయి. విశాఖపట్నంలో డేటా సెంటర్ మరియు ఐటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయడానికి ఆమోదం లబించింది. అమరావతిలో 4%-%స్టార్ హోటళ్లు, విశాఖపట్నం జిల్లా అరకు వ్యాలీలో ఒక లగ్జరీ రిసార్ట్, శ్రీశైలం (నంద్యాల జిల్లా)లో 3%-%స్టార్ హోటల్ మరియు కాకినాడ జిల్లాలో ఒక కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం లబించింది. సౌర విద్యుత్ మరియు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు అనంతపురం, విజయనగరం, కర్నూలు మరియు నంద్యాల జిల్లాల్లోను, కర్నూలు, ఏలూరు మరియు చిత్తూరు జిల్లాల్లో ఆహార ప్రాసెసింగ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆమోదం లబించింది. ఆంధ్రప్రదేశ్ టెక్ హబ్‌లకు భూమి ప్రోత్సాహకం విధానం (4.0) 2024%-% 29 టైర్%-%2 నగరాల్లో



రాష్ట్ర పోటీతత్వాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విధానం మధ్య తరహా సంస్థలు మరియు అభివద్ధి చెందుతున్న రంగాలకు ఎకరానికి రూ.4 కోట్ల చొప్పున పెట్టుబడికి సిద్ధంగా ఉన్న భూమిని అందిస్తుంది, 500 ఉద్యోగాలు మరియు 12 నెలల్లో ప్రాజెక్ట్ కార్యాచరణకు హామీ ఇస్తుంది. గూగుల్ అనుబంధ సంస్థ అయిన రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ. 87,520 కోట్ల భారీ పెట్టుబడితో నాలుగు వందల ఎనభై ఎకరాల్లో విస్తరించి ఉన్న అత్యాధునిక డేటా సెంటర్ సౌకర్యాలను స్థాపించనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రెండు వందల ప్రత్యక్ష ఉద్యోగాలతో పాటు వేలాది పరోక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. నెదర్లాండ్స్, వర్జీనియా మరియు తైవాన్ వంటి ప్రాంతాలలో గూగుల్ డేటా సెంటర్ పెట్టుబడులు స్థిరంగా పరివర్తన ప్రయోజనాలను అందించిన నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ కూడా ఇలాంటి అభివద్ధి లాభాలను అనుభవించడానికి సిద్ధంగా ఉంది.

## వైఎస్సార్ సీపీ తలపెట్టిన కోటి సంతకాల

# సేకరణ పోస్టర్ ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సత్తి

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ప్రజా ఉద్యమం
- నేటి నుంచి 45 రోజులు విస్తృత కార్యక్రమం

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 10:** పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని, వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో వైయస్ జగన్ 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే, ప్రైవేటీకరణ ద్వారా వాటిని సీఎం చంద్రబాబు నాయుడు పేదలకు అందకుండా దూరం చేస్తున్నారని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈరోజు అనపర్తి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోటి సంతకాల సేకరణ పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు, ప్రజా సంఘాలతో కలిసి ఈరోజు నుంచి రాష్ట్రంలో ప్రజా ఉద్యమం ప్రారంభం కాబోతోందని 45 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నుంచి రచ్చబండ కార్యక్రమాలు మొదలవుతాయి. పార్టీ మాత్రమే కాకుండా పౌర సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న మేధావి వర్గాలు, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు సంతకాల సేకరణలో పాల్గొనాలని కోరుతున్నామని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ప్రజా ఉద్యమం చేపట్టి గవర్నర్ దృష్టికి తీసుకువెళ్తామని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.



ఈ సందర్భంగా అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, అనపర్తి వైయస్ఆర్‌సీపీ మండల కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి టౌన్ అధ్యక్షులు, రంగంపేట మండల పార్టీ ఇంచార్జ్ నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి (మురళి),బిక్కవోలు మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి),పెదపూడి మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ,జడ్పీటీసీ సత్తి గీతా వరలక్ష్మి వెంకట్ రెడ్డి, పొలమూరు వైస్ సర్పంచ్ సూరారెడ్డి,నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఇమ్మంది విజయ కుమారి,కోటి,కృష్ణ, ఎంపీటీసీ సభ్యులు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కొండేటి భీమేష్ , తిరగట్టి శివ,సునీల్,ఎంపీటీసీ సభ్యులు ఏడుకొండలు, ఏసు, ఎంపీటీసీ సభ్యులు దాసు, గోపి,ఇబ్రహీం,యాసిడ్ రాము,రవి,మేడపాటి శివ శంకర్ రెడ్డి,కొత్తూరు రామారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరం లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహణ

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 10:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ బాలికల దినోత్సవం ధర్మవరం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడింది. "మిషన్ వసల్య - కిశోరి వికాసం" కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ వేడుకను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికలు కుటుంబానికి ఆధారం, సమాజానికి శక్తి, దేశానికి భవిష్యత్తు. ప్రతి బాలికకు సమాన హక్కులు, సమాన అవకాశాలు లభించే సమాజం నిర్మించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. విద్యతో పాటు ఆత్మవిశ్వాసం, ధైర్యం, నైపుణ్యాలు, నైతిక విలువలతో ఎదిగిన బాలికలే రేపటి సమాజాన్ని ముందుకు నడిపించగలరు అని అన్నారు. అలాగే బాలికల భద్రత, ఆరోగ్యం, పోషణ, నైపుణ్యాభివృద్ధి కోసం కేంద్ర



మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టాయని, అవి గ్రామ స్థాయికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఆధునిక ప్రపంచంలో పోటీకి తగిన విధంగా బాలికలు డిజిటల్ లిటరసీ, సాంకేతిక పరిజ్ఞానం, నాయకత్వ నైపుణ్యాలు నేర్చుకోవడం అత్యంత అవసరమని ఆయన సూచించారు. ప్రతి బాలిక తన సామర్థ్యంపై నమ్మకం పెంచుకుని సమాజంలో నాయకురాలిగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులు మాట్లాడుతూ బాలికల సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం విస్తృత చర్యలు తీసుకుంటోందని, పౌష్టికాహార పథకాలు, ఫ్రీ హెల్త్ చెకప్‌లు, హెల్త్ అవేర్‌నెస్ క్యాంపులు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా పాఠశాల స్థాయిలో బాల్యవివాహాల నిరోధం, బృణహత్యల నిర్మూలన వంటి అంశాలపై వ్యాసరచన, ఎలక్యూషన్ పోటీలు నిర్వహించామని, అందులో గెలుపొందిన విద్యార్థులకు విలువైన బహుమతులు అందజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాయి ప్రకాష్, స్పెషల్ ఆఫీసర్ నరసింహమూర్తి, మండల విద్యాధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి, సిడిపిఓ లక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్లు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## 16న శ్రీశైలంకు మోడీ రాక

-మొదటిపేజీ తరువాయి

లేకుండా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి, అప్పగించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి సున్నిపెంటలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులను అత్యవసరంగా పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుండి ప్రధానమంత్రి పర్యటించే ప్రదేశాల దాకా రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, లైటింగ్, పార్కింగ్ వంటి అన్ని అంశాల్లో చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. పర్యటన సమయంలో గ్రీన్ రూమ్‌లో ప్రధానమంత్రి కార్యాలయంలో లభించే సదుపాయాలు సమానంగా ఉండేలా పంచాయతీరాజ్ ఇంజినీర్లు ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు నిపుణులైన వైద్యుల బృందాలను నియమించి, అంబులెన్స్‌లు, అవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉంచాలని జీజీహెచ్ సూపరింటెండెంట్, డీసీహెచ్ఎస్ అధికారులను ఆమె ఆదేశించారు. భ్రమరాంబ గెస్ట్ హౌస్ మరియు దేవస్థాన పరిధిలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పర్యటన ప్రాంతం అంతటా పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టి, శుభ్రతతో సుందరంగా తీర్చిదిద్దాలని శానిటేషన్ అధికారులను సూచించారు. పార్కింగ్ స్థలాలు, బారికేడింగ్, తాగునీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాల సమన్వయం వంటి అంశాలు అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని పూర్తి చేయాలన్నారు. ప్రతి శాఖ నోడల్ అధికారిని నియమించి, రోజువారీ పురోగతి నివేదిక సమర్పించాలన్నారు. పర్యటన సమయంలో ఏ చిన్న లోపం చోటు చేసుకోకుండా, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. ఇది జిల్లాకు గౌరవకరమైన, ప్రతిష్ఠాత్మకమైన పర్యటన అని... శ్రీశైల దేవస్థాన పవిత్రతకు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలి" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిల్లలపై ఒత్తిడి పెరుగుతోంది

**విజయవాడ :** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇండ్లాస్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థినిలతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ లక్ష్మీశా, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డి.ఎం.హెచ్.ఓ సుహాసిని ర్యాలీలో పాల్గొన్నారు. ఐఎంఏ హాల్ నుంచి ఏలూరు రోడ్, అప్సర థియేటర్ మీదుగా ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో చాలా మంది ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నారని.. విద్యార్థుల ప్రతిభను మించి వారిపై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు ఆలోచనల్లో కూడా మార్పు రావాలని సూచించారు. మానసిక వ్యాధులతో బాధ పడేవారి సంఖ్య పెరుగుతోందన్నారు. ప్రపంచంలో 90 కోట్ల మంది మానసిక వ్యాధులుతో బాధ పడుతున్నారని మంత్రి వెల్లడించారు. వారిని ముందుగా గుర్తించకపోవడం వల్ల ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. మన దేశంలో 15 కోట్ల మంది మానసిక ఇబ్బందులతో బాధ పడుతున్నారని తెలిపారు. సమాజంపై కూడా వీరి ప్రభావం చాలా ఉందన్నారు. ఆర్థిక ప్రభావం కూడా ఒక ట్రిలియన్ డాలర్లుగా ఉందని అన్నారు. మానసిక వ్యాధులపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించాలని వ్యాఖ్యానించారు. పిల్లలపై కూడా అనేక విధాలుగా ఒత్తిడి పెరుగుతోందన్నారు. యువత, చిన్న పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. 2021లో 8067 మంది ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకున్నారని మంత్రి చెప్పుకొచ్చారు. మానసిక వ్యాధులకు చికిత్స అందించేందుకు అవసరమైన సైకియాట్రిక్‌లు మన దగ్గర లేరన్నారు. లక్ష మందికి ముగ్గురు సైకియాట్రిక్‌లు అవసరం ఉంటే 0.75 శాతమే ఉన్నారని వివరించారు. ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందిస్తున్నామని.. దేశంలో ఏపీ మంచి వైద్యం అందించడంలో ముందున్నామని వెల్లడించారు. క్లినికల్ సైకాలజీ ఏర్పాటుకు ఇండ్లాస్‌కు అవకాశం ఇచ్చామన్నారు. మానసిక వ్యాధులపై ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాలని సూచించారు. తొలి దశలోనే గుర్తించి సరైన వైద్యం ఇప్పించాలన్నారు. పిల్లలు బాగా ఎదగాలనీ కోరుకోవాలి.. కానీ ఒత్తిడి చేసి వారిని మానసికంగా ఇబ్బందులకు గురిచేయవద్దని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

**వాటికి బానిస కావొద్దు: కలెక్టర్**

మానసిక ధృడత్వం నేడు చాలా ముఖ్యమని కలెక్టర్ లక్ష్మీ శా అన్నారు. చాలా మంది చిన్న అంశాలకే ఒత్తిడికి గురి అవుతున్నారని.. నలుగురితో కలిసి ఉండలేక మెంటల్‌గా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నేటి సమాజంలో సెల్‌ఫోన్ కూడా మానసిక వ్యాధులకు ప్రధాన కారణంగా చెప్పుకొచ్చారు. గేమ్స్, సోషల్ మీడియా ప్రభావం యువతపై బాగా ఉంటుందని.. వాళ్ల ప్రపంచం దాటి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. సమాజం మొత్తం ఈ తరహా ఘటనలపై ఆలోచన చేయాలన్నారు. పిల్లలు సెల్ ఫోన్ గేమ్స్‌కు బానిస కాకుండా చూడాలని సూచించారు. సైకియాట్రిక్‌లు ద్వారా తొలి దశలో వైద్యం అందించేలా చూడాలని.. ప్రతి ఒక్కరూ మానసిక రుగ్మతలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ లక్ష్మీ శా వెల్లడించారు

## 'అప్పుడు రూ. 99లకే "క్వార్టర్" ఇప్పుడు 99 పైసలకే ఎకరం భూమి'

-మొదటిపేజీ తరువాయి

కురసాల కన్నబాబు ఆవిష్కరించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వంలో 17 కళాశాలల్ని తీసుకువచ్చి ..ఐదు కళాశాలల్లో అడ్మిషన్లు పూర్తి చేసిన ఘనత మాజీ సీఎం వైఎస్ జగన్‌ది. పేదల పక్షాన జగన్... కార్పొరేట్ సంస్థల పక్షాన చంద్రబాబు ఉంటారని ప్రజలకు తెలుసు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. అన్ని వర్గాల నుండి ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుకూలంగా మద్దత్తు కూడకట్టాలి నిర్ణయించారు. రచ్చ బండ కార్యక్రమం ద్వారా ప్రజలకు అన్ని విషయాలు తెలియజేస్తాం. మేధావులు,తటస్థుల వద్దకు వెళ్ళి మెడికల్ కళాశాలల్ని అమ్మేయ్యడం ఎంత దుర్మార్గమో చెబుతాం. నిన్న జగన్ పర్యాటనలో ప్రభుత్వ తీరు బ్రిటిష్ పాలనను మించిపోయింది. ఎన్నో రకాలుగా జగన్ పర్యటనను ఫెయిల్ చేయ్యలని చూశారు. ఎప్పుడు లేనంతగా జగన్ కోసం జనం ప్రభంజనంలా తరలి వచ్చారు. మలమూత్రాలు కలిసిన నీళ్ళు తాగాల్సిన దుస్థితి గిరిజన హస్టల్స్ లో ఉండడం దుర్మార్గం. గిరిజన విద్యార్థులకు త్రాగునీరు అందించలేని చంద్రబాబు విజన్ 2027 అంటున్నాడు.లి క్వాంటమ్ వ్యాలీ అంటూ కాలయాపన చేస్తున్నాడు. పాడేరు లో ఒక మెడికల్ కళాశాల నిర్మించాలనే ఆలోచన 15 ఏళ్ళ ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు కు ఎందుకు రాలేదు. లిచంద్రబాబు కు అమ్మేయడం...దోచుకోవమే తెలుసు. మేము వస్తే రూ.99 లకు క్యాటర్ బాటిల్ ఇస్తామని చంద్రబాబు చెప్పాడు..ఇప్పుడు 99 పైసలకే ఎకరం భూమి ఇస్తున్నాడు. ఒక ప్రతిపక్ష నేతగా...పార్టీ అధ్యక్షుడుగా వైఎస్ జగన్ విశాఖ వస్తే.. పోలీసు అధికారులు కూటమీ నేతల్లా మాట్లాడారు. వైఎస్ జగన్ మాజీ ముఖ్యమంత్రి. 2029 లో వైఎస్ జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని పోలీసు అధికారులు గుర్తించండి' అని హెచ్చరించారు.

## టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులతో రండి

-మొదటిపేజీ తరువాయి

ఆ కంపెనీ ప్రతినిధులు డాక్టర్ చక్రవర్తి, సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని సీఎం చంద్రబాబు నేతత్వంలో కూటమి ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను తక్షణమే అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకురావడంతో ఆ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఏర్పాడిందన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున టెక్స్ టైల్స్ పార్క్ లో నిర్మాణం చేపట్టామన్నారు. అనంతరం అమెల్ సి ఆల్ట్ కన్సార్టియం ప్రతినిధులను మంత్రి సవిత ఘనంగా సత్కరించారు.

# ధైర్యంగా అడుగులు ముందుకు వేయండి





**- అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**

**- చెన్నేకొత్తపల్లి మోడల్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం**

**- తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దు.. ఎమ్మెల్యే సునీత**

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 10:** అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదని.. ఎవరో ఏదో అనుకుంటారని మీరు రాజీ పడవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఆర్డిఓ మహేష్, సిఐ శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ బాలికలకు అంతర్జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మాయిలు చదువుకునే సమయంలోనే ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఎవరో ఏదో అనుకుంటారని ఆగిపోవద్దని... అబ్బాయిల కంటే అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదన్నారు. ఒకప్పుడు తాను వంటింటికి మాత్రమే పరిమితమని.. అనుకోకుండా తన భర్త మరణంతో రాజకీయాల్లోకి రావాల్సి వచ్చిందన్నారు. నామినేషన్ వేసేందుకు వెళ్లే సమయంలో ఏడు మంది చనిపోయారన్నారు. ఆ రక్తపు మడుగులోనే తాను వెళ్లి నామినేషన్ వేశానన్నారు. నాకు రాజకీయాలు వద్దు అనుకుంటున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, తన కుటుంబ సభ్యుల సహకారంతో ముందుకు వెళ్లానని ఎమ్మెల్యే సునీత అన్నారు. అందుకే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నట్లు చెప్పారు. తన కూతురు కూడా డాక్టర్ కావాలని పరిటాల రవి కోరుకున్నారని ఆ విధంగానే ఇప్పుడు గైనకాలజిస్ట్ అయ్యారన్నారు. ఒకప్పుడు తనకు చదువుకునేందుకు అవకాశాలు లేక మధ్యలోనే ఆగిపోయానన్నారు. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అమ్మాయిలు చదువును ప్రోత్సహిస్తోందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. చిన్నవయసులో కొందరి మాటలు విని పక్కదారి పట్టే అవకాశం ఉంటుందని.. ఇలాంటి వాటి విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివిస్తుంటారని.. ఆ ఆశల్ని వమ్ము చేయకుండా ఉన్నత శిఖరాలకు వెళ్లారని సూచించారు. ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో ఎక్కువమంది మహిళలు ఉపాధ్యాయులుగా వచ్చారన్నారు. ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. పాఠశాలల్లో కొన్ని అసౌకర్యాలు గమనించామని కచ్చితంగా ఆ సమస్యలు తీరుస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు వచ్చిన తర్వాత ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని ఇందులో మహిళలకు ఎక్కువగా అవకాశాలు ఉంటున్నాయన్నారు. మీరు కష్టపడి చదివి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం స్థానికంగా ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో రూ.2.25 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఇంటర్మీడియట్ అదనపు భవనాల నిర్మాణాల పనులను ఎమ్మెల్యే సునీత, ఆర్డీవో పరిశీలించారు. భవనాల నిర్మాణం నాన్యతగా ఉండాలని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు..

# రావులపాలెం బాలికల వసతి గృహంలో మరమ్మతులు, నిర్మాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

**- కూటమి ప్రభుత్వంలో పురోభివృద్ధి దిశగా విద్యావ్యవస్థ.....**

**- బాలికల పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.....**

**- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి ఫలితాలు ఇస్తుందని వ్యాఖ్య.....**




ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పన, పనితీరు మెరుగుపడిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన రావులపాలెం ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం ఏ విధంగా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం గతంలో ఎలా ఉండేది? ఇప్పుడు బాగుంటుందా? గుడ్డు వారానికి ఎన్నిసార్లు ఇస్తున్నారు అని అడిగారు. గత ప్రభుత్వ హయాంలో భోజనంలో పురుగులు వచ్చిన సందర్భాలు ఉన్నాయని, ఈ ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యంతో భోజనం వడ్డిస్తున్నారని, ప్రతిరోజు రుచికరమైన భోజనం అందిస్తున్నారని, వారానికి ఆరు రోజులు గుడ్డు ఇస్తున్నారని విద్యార్థినులు ఎమ్మెల్యేకు తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడ్డాయని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మెరుగ్గా సాగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్లను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చాలా బాగున్నాయని తెలపడంతో ఎమ్మెల్యే బండారు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. సాంఘిక సంక్షేమ శాఖ నిధులు రూ.17.3లక్షలతో వసతి మరమ్మతుల ప్రారంభానికి కొబ్బరికాయ కొట్టారు. వసతి గృహంలో గదులు, బాత్ రూమ్స్ తదితరాలను పరిశీలించారు. పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి ప్రసాద్, జక్కంపూడి బాలాజీ, కోట సోమేశ్, నందం సత్యనారాయణ, చిన్న కె వి,పసుపులేటి రాధాకృష్ణ, సరిపెల్ల శ్రీనివాసరాజు, బొంతు రాంబాబు సాధనాల శ్రీను, సిద్ధంశెట్టి సురేష్, అనే సుబ్బారావు, సాధనాల బాబి, జక్కంపూడి నాగేశ్వరరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జి ఎస్ టి తో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరిన సందర్బంగా ఎమ్మెల్యే నల్లమిల్లి ఆధ్వర్యంలో మోడీ కి ధన్యవాదములు తెలుపుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదం తెలిపిన రామవరం గ్రామ పంచాయతీ పాలకవర్గం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 10:** అనపర్తి మండలం రామవరం పంచాయతీ కార్యాలయంలో నెక్స్ట్ జనరేషన్ GST సంస్కరణలతో అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చిన సందర్భంగా భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి, ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ కి మరియు GST మండలికి ధన్యవాదాలు తెలుపుతూ అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ గిరాడ గంగభవాని తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం జరిగింది. గ్రామ పంచాయతీ సిబ్బందితో సమావేశమై ఏవిధంగా నెక్స్ట్ జనరేషన్ GST సంస్కరణలతో అన్ని వర్గాలకు చేకూర్చిన లబ్ధి గురించి ఏ విధంగా గ్రామస్థులకు అవగాహన కలిపిస్తున్నారన్న దానిపై గ్రామ పంచాయతీ సిబ్బందిని వివరము అడిగి తెలుసుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..భారతదేశం ఆర్థిక రంగంలో నాలుగో స్థానానికి ఎదిగాం. రక్షణ రంగంలో బలమైన శక్తిగా మన దేశాన్ని తీర్చిదిద్దం ద్వారా నరేంద్ర మోడీ సమర్థ నాయకత్వానికి ఒక నిదర్శనంగా మనం చెప్పవచ్చు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ఏదైతే ప్రతిపక్షాలకు సంబంధించిన రాష్ట్రాలు వారి జీఎస్టీ మండలి మద్దతు తెలియ చెప్పాలని ఒక ఆలోచనతో జిఎస్టి మండల సమావేశానికి తమ వ్యతిరేకత తెలియ చెప్పాడానికి వచ్చినప్పటికీ అక్కడ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విధానం చూసి వారు కూడా ఏకగ్రీవంగా జిఎస్టి మండలి లో ఈ సంవత్సరం ఆమోదం తెలపడం అనేది ఇవాళ నరేంద్ర మోడీ సమర్థ నాయకత్వంకి నిదర్శనం. ఇవాళ జీఎస్టీ తగ్గింపు సంస్కరణలలో ఏ విధమైన మార్పులు తీసుకువస్తున్నాయో దేశ ప్రజానికానికి అందరికీ తెలియజేస్తున్నాను. ముఖ్యంగా క్యాన్సర్ కు ఉపయోగించే పరికరాలు గాని,ఇతర వైద్య సేవలు గాని వాటన్నింటికీ సంబంధించి 18% ఉన్న జీఎస్టీను జీరో % కు తగ్గించడం ద్వారా పెద్ద ఎత్తున రోగులకు ఉపశమనం కలిగించే చర్యలను నరేంద్ర మోడీ నాయకత్వంలో ఇవాళ కేంద్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింది.అదేవిధంగా అనేక రకమైన మెడికల్ కిట్స్ ఉన్నాయి ఆ మెడికల్ కిట్స్ అన్నింటిపై 12% ఉన్న జీఎస్టీని 5% మరియు జీరో % తీసుకురావడం ద్వారా పెద్ద ఎత్తున ఇవాళ ఉపయోగకరంగా ఉండేలా చేయడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి ఏదైతే భారతదేశం వ్యవసాయం ప్రాధాన్యత కలిగిన దేశం.ముందు దానికి ముఖ్యంగా వ్యవసాయానికి సంబంధించి ఏదైతే పనిముట్లు గాని, ఇతర వాటికి వాడతా ఉన్నామో దానికి సంబంధించిన జివెస్టిని 18% నుంచి 5 % కు తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా గృహ ఉపకరణలు ఏదైతే విద్యుత్ పరికరాలు ఉన్నాయి వాటి పైన కూడా 25% ఉన్న టాక్స్ ఇవాళ 18% కు తీసుకురావడం జరిగింది. అనేక వస్తువులు ఇవాళ ముఖ్యంగా సామాజిక ప్రజానీకానికి నిత్యవసర వస్తువులు అదే విధంగా ఆరోగ్య రంగానికి సంబంధించి పూర్తిగా తొలగింపుతో పాటు ఇవాళ ఖరీదైన కార్లు,బైక్స్ విషయంలో కూడా చాలా పెద్ద ఎత్తున ధర తగ్గే పరిస్థితి వచ్చింది. ఇవాళ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దాదాపుగా 48 వేల కోట్ల రూపాయలు ఆదాయాన్ని నష్టపోతున్న కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అంటే వ్యాపారం కాదు సేవ దృక్పథంతో ఒక సేవ భావంతో ప్రజలకు ప్రయోజనాలు చేకూర్చాలని ఒక సత్సంకల్పంతో ఎంత పెద్ద ఎత్తున ఈ సంస్కరణకు పూనుకోవడం జరిగింది. ఇవాళ భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో భారతదేశంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అదే విధంగా జీఎస్టీ మండలి ప్రతిపక్ష ప్రభుత్వాలతో కలసి జీఎస్టీ మండలి ఏదైతే నిర్ణయం తీసుకున్నా జీఎస్టీ సంస్కరణలో నెక్స్ట్ జనరేషన్ జిఎస్టి 2.0 సంస్కరణ చేపట్టిందో ఈ సంస్కరణల వలన దేశ ప్రజానీకానికి విపరీతమైన లబ్ధి చేకూరింది. ముఖ్యంగా హెూం అప్లికేషన్స్ మీద గాని, ప్రొడక్ట్స్ మీద గాని, మెడిసిన్స్ మీద గాని, టూ వీలర్స్,ఫోర్ వీలర్స్ పైన గానీ, అదే విధంగా అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ పైన గాని పెద్ద ఎత్తున సేవింగ్స్ రావడం జరిగింది.దసరా గత సంవత్సరం కన్న 40 శాతం అమ్మకాలు పెరిగయని ఈ GST తగ్గడం వల్ల కొనుగోలు శాతం పెరిగిందని దీనివలన ఆర్థికంగా కేంద్ర ప్రభుత్వంకి కానీ, రాష్ట్ర ప్రభుతం మీద భారం తగ్గింది. వినియోగదరుల మీద భారం పడకుండా చేయడం జరుగుతుంది. మెట్టమొదటిగా ఆలోచన చేస్తే భారతదేశానికీ స్వాతంత్ర వచ్చిన తరువాత GST సంస్కరణలు చేపట్టిన పెద్దగా లబ్ది జరగలేదు కానీ నరేంద్ర మోడీ గారు వచ్చిన తరువాత కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వం పై భారం పడిన కానీ లబ్దిచేకూర్చి ముందుకు వెళ్తా ఉంది.తప్పనిసరిగా ఈ నిర్ణయం GSTb 2.0 సంస్కరణ ద్వారా ప్రజలకి ధరలు తగ్గించడమనేది ఇవాళ ప్రధాని నరేంద్ర మోడీ కి, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ గారికి, GST మండలికి ధన్యవాదాలు తెలుపుతూ ఈరోజు రామవరం గ్రామ పంచాయతీలో తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్ళి అవాగాహన కల్పించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డ్ మెంబర్లు,ఎంపీటీసీలు, రామవరం గ్రామపంచాయతీ సిబ్బంది,కూటమినాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు

## పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి, రథ సప్తమి వేడుకలను విజయవంతం చేయాలి -

**– టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్**




**అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 10:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు దిగ్విజయం అయిన నేపథ్యంలో అదే స్ఫూర్తితో తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలను, వైకుంఠ ఏకాదశి, రథసప్తమి వేడుకలను విజయవంతం చేయాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల తర్వాత సమీక్ష సమావేశం శుక్రవారం తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ఎటు చూసినా ఈసారి అనూహ్యంగా సానుకూల వాతావరణం కనిపించిందని టిటిడి ఈవో తెలిపారు. భక్తులకు టిటిడి కల్పించిన సౌకర్యాలపై గ్యాలరీలు, క్యూలైన్లలోని భక్తులు 100 శాతం సంతృప్తిని వ్యక్తం చేయడం గమనార్హమన్నారు. బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఆహ్వానించేందుకు వెళ్లిన సమయంలో సిఎంగారు పలు సూచనలు చేశారని, టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు, పాలక మండలి సభ్యులు, జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ విభాగం, టిటిడిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయం, శ్రీవారి సేవకుల సేవలు, భక్తులు, మీడియా సమిష్టి సహకారంతో విజయవంతం అయ్యాయన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల ప్రారంభం నుండి చివరి రోజు వరకు పని చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజునే దేశ ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గార్ల పర్యటన, పీఏసీ - 5 ప్రారంభోత్సం తదితర కార్యక్రమాలు ఉన్నా అందరూ సమిష్టిగా పనిచేశారన్నారు. బ్రహ్మోత్సవాలలో గ్యాలరీలలోను, క్యూలైన్లలోను, గరుడ సేవ రోజు ప్రణాళికా బద్ధంగా ప్రతి ఒక్క భక్తుడికి అన్నప్రసాదాలు అందించేలా, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుద్ధ్య పనులు చేశారని, ఆకట్టుకునేలా విద్యుత్ కాంతులు, పుష్ప అలంకరణలు, రవాణా, ట్రాఫిక్, తదితర సేవలలో అందరూ చిత్తశుద్ధితో పనిచేశారన్నారు. వచ్చే బ్రహ్మోత్సవాలకు సిసి కెమెరాలను అనుసంధానం చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్, రియల్ టైం ఫీడ్ బ్యాక్ తీసుకుని భక్తుల ఇబ్బందులను అంచనా వేసి అందుకు తగ్గ ఏర్పాట్లు చేపట్టేందుకు ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ భక్తుల రద్దీని నియంత్రించేందుకు క్యూలైన్లు ఏర్పాటు, టిటిడి, విజిలెన్స్, పోలీసులు సమన్వయంతో పనిచేశారన్నారు. ఈ ఏడాది టెక్నాలజీ సేవలను బాగా సద్వినియోగం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి మరియు పోలీసు ఉన్నతాధికారులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికంగా బలహీన కుటుంబాలకు ఊరట - మంత్రి సత్య కుమార్ యాదవ్"



**అంకుశం న్యూస్ ధర్మవరం, అక్టోబర్ 10:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం విజయవాడ సచివాలయంలోని ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ం ప్రజలకు అకాలదురదృష్టం సంభవించినప్పుడు, వారి కుటుంబాలకు సహాయం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు తక్షణ ఉపశమనాన్ని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ సహాయం ప్రతి అర్హుడికి చేరేలా ఆరోగ్య శాఖ సమన్వయంతో నిరంతరంగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, మచిలీపట్నం, శ్రీశైలం ప్రాంతాలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు మొత్తం రూ. 13,24,277 విలువ గల చెక్కులు పంపిణీ చేసినట్లు మంత్రి వివరించారు. ప్రతి కుటుంబానికి పరిస్థితులకు అనుగుణంగా సహాయం అందించేలా సమీక్షించి పంపిణీ చేశామని ఆయన అన్నారు. "ప్రజల ఆరోగ్య భద్రతే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం. అవసర సమయాల్లో ప్రజలకు తోడుగా ఉండే ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వం," అని అన్నారు. అంతేకాక, ప్రజలు తమ ఆరోగ్య సమస్యలపై నిస్సంకోచంగా స్థానిక వైద్యాధికారులను సంప్రదించాలని, అవసరమైతే సిఎంఆర్ఎఫ్ సహాయాన్ని పొందవచ్చని సూచించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇంకా అనేక మంది బాధిత కుటుంబాలకు త్వరలోనే సహాయం అందించనున్నట్టు తెలిపారు.

## ఫిష్ మాల్ట్ తొలగించవద్దని కమీషనర్ కు వినతి!



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 10:** గత ప్రభుత్వం"ఫిష్ ఆంధ్ర ఫిట్ ఆంధ్ర" ప్రోగ్రామ్ క్రింద బెస్త శరత్ కు అనంతపురం నగరం నందు గల సిరికల్చర్ ఆఫీస్ వద్ద,చేపలు అమ్ముకోవడానికి తాత్కాలికంగా నగర పాలిక స్థలం కేటాయించింది. ఆ సందర్భంగా సంబంధిత అసిస్టెంట్ కమిషనర్ ఫిషరీస్,జిల్లా కలెక్టర్,ఆనాటి ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఫిష్ మాల్టును ప్రారంభించారు. సదర్ మాల్టు ఏర్పాటు చేసుకోవడం కోసం సుమారు 7లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకొని,ఆనాటి నుండి నగరపాలికకు గుత్తలు చెల్లిస్తూ చేపలు అమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. సదరు స్థలంపై కన్నేసిన రాయల్ కొండయ్య అనే వ్యక్తి పబ్లిక్ కు ఇబ్బందిగా ఉన్న కారణంగా సదరు మాల్ట్ తొలగించాలని కలెక్టర్ గారిని పక్కదారి పట్టించే విధంగా, ప్రజాస్పందనలో ఒక నకిలీ అర్జీ పెట్టడం వల్ల సంబంధిత నగరపాలక సిబ్బంది పోలీసు సహకారంతో నిన్నటి దినం తొలగించడానికి రావడం జరిగింది కావున సదరు మాల్టను తొలగించవద్దని కమిషనర్ గారితో చర్చించడం జరిగింది.జరిగిన విషయాన్ని కలెక్టర్ గ్రేవియన్స్ కు తెలియజేస్తామని సదరు కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు,బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ, సిపిఐ నాయకులు రమణ,తెలుగుదేశం పార్టీ నాయకులు చేపలహరి, సింగనమల రమేష్,వైసిపి నాయకులు ఓబిరెడ్డి, రాజారెడ్డి,బెస్త సేవా సంఘం నాయకులు గంగప్ప,నాగేంద్ర, హరినాథ్, సురేష్ ,శ్రీనివాసులు, శంకర్,వెంకీ తదితరులు పాల్గొన్నారు.

